MON - M U_SAT - M U.qxd 05-12-2023 08:16 AM Page 1

మార్పు కోసం ...

# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 133/ 05 మంగళవారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

# అప్రమత్తంగా ఉండాలి



3లో

- ప్రాణనష్టం జరక్కుండా ముందస్తు చర్యలు
- పునరావాస శిబిరాల్లో ప్రజలకు అన్ని వసతలు
- ఇంటికి వెళ్లే సమయంలో ఒకక్కొరికి 2500 అందచేత
- జిల్లాకు అత్యవసరంగా 2కోట్లు విడుదల
- అవసరమైన ఆహారధాన్యలు సమకూర్చిన అధికారులు
- కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్

## ఆ కోపాన్ని పార్లమెంట్‌లో చూపించవద్దు : మోడీ

ఢిల్లీ,డిసెంబర్4(మరో ఉదయం):



అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామని కోపంతో ఉన్న కాంగ్రెస్ తన కోపాన్ని పార్లమెంట్ సమావేశాల్లో చూపించవద్దని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. ఆయన సోమవారం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపై కోపం తెచ్చుకోకుండా పార్లమెంట్‌లో చర్చకు రావాలన్నారు. నిన్న విడుదలైన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్‌లను హస్తగతం చేసుకుంది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 3 రాష్ట్రాల్లో ఘోర ఓటమి తరువాత కాంగ్రెస్ నేతలు నైరాశ్యంలో మునిగిపోయారు. 2024 లోక్ సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష ఇండియా కూటమికి ఈ ఫలితాలతో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీనిపై ప్రధాని స్పందిస్తూ.. 9 ఏళ్ల నుంచి బీజేపీని తిట్టడమే ప్రతిపక్ష నేతలు పనిగా పెట్టుకున్నారని.. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఇకనైనా సానుకూలంగా ఉండాలని కోరారు. ఓటమి నుంచి పాఠం నేర్చుకుని ముందుకు సాగాలని.. ప్రతికూల ధోరణిని వదిలేయాలని సూచించారు. నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో మూడు రాష్ట్రాల్లో మెజారిటీ మార్కును దాటి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఘోర ఓటమిపాలైంది. అక్కడ బీజేపీ విజయం సాధించింది. కానీ తెలంగాణలో మాత్రం అధికార బీఆర్ఎస్ ను ఓడించడంతో కాంగ్రెస్ తొలి సారి పవర్ చేపట్టనుంది. ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, తెలంగాణ ముఖ్యమంత్రులు గవర్నర్లకు రాజీనామా లేఖలు పంపించారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక సమరానికి ఇటీవల జరిగిన ఎన్నికల్ని సెమీ ఫైనల్స్ గా భావిస్తున్నారు.

## తెలంగాణలో రెండు రోజులు అత్యంత భారీ వర్షాలు..!

## రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

రాష్ట్రంలో రాగల రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చ రించింది. సోమవారం నుంచి మంగళ వారం ఉదయం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. భూపాలపల్లి, జయశంకర్, ములుగు, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కూరుస్తాయని చెప్పింది.

## తెలంగాణలో బిజెపి గ్రాఫ్ పెరిగింది

- ఓటింగ్ శాతం 19శాతానికి పెంచుకున్నాం
- వచ్చే ఐదేళ్లకు కార్యాచరణ చేపడతాం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్4(మరో ఉదయం):

నరేంద్ర మోడీ నాయకత్వంలో విజయం సాధిస్తానమనే విషయంలో దేశంలో ఎవరికీ ఎటువంటి అనుమానం లేదని, ఆ విషయం కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిన బీజేపీ..2024లో రాబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని మోడీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ కొట్టబోతుందని అన్నారు. డిసెంబర్ 4వ తేదీ సోమవారం కిషన్ రెడ్డి.. నాంపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలోనూ 2018లో ఒక సీటు సాధించి, 6.9 ఓట్ల శాతంతో ఉన్నటువంటి బీజేపీ.. ఐదు నెలల్లో నాలుగు పార్లమెంటు స్థానాలకు 19 శాతం ఓటింగ్ శాతం పెంచుకుని నాలుగు

మిగతా 6 లో



## ప్రజల తీర్పుతో హుందాగా ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్నాను: కేసీఆర్

- వచ్చే నెల 16వ తేదీ వరకు మన ప్రభుత్వానికి అవకాశం ఉందన్న కేసీఆర్
- కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని ఎమ్మెల్యేలకు సూచన
- త్వరలో శాసన సభా పక్ష నేతను ఎన్నుకుందామన్న కేసీఆర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి అనంతరం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గెలిచిన ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో ఆయన పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే నెల 16వ తేదీ వరకు మన ప్రభుత్వం కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ ప్రజల తీర్పు నేపథ్యంలో హుందాగా తప్పుకున్నట్లు చెప్పారు. కొత్త ప్రభుత్వానికి మనం సహకరిద్దామని... ఏం జరుగుతుందో చూద్దామన్నారు. త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ సమావేశం ఉంటుందని, ఫలితాలపై సమీక్ష ఉంటుందని వెల్లడించారు. త్వరలో పార్టీ శాసన సభా పక్ష నేతను ఎన్నుకుందామన్నారు.



## సిఎం ఎంపిక నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానికి అప్పగింత

- ఏకవాక్య తీర్మానం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- తీర్మానాన్ని ఖర్గేకు పంపించిన కాంగ్రెస్
- సోనియాతో చర్చించి నిర్ణయం తీసుకోనున్న ఖర్గే
- మరోవైపు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారానికిచురుకుగా ఏర్పాట్లు

హైదరాబాద్,డిసెబర్4(మరో ఉదయం):

తెలంగాణలో కొత్త సీఎం ఎంపిక బాధ్యతను కాంగ్రెస్ అధినాయకత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ శాసనసభా పక్షం తీర్మానం చేసింది. ఈ మేరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అప్పగించారు. తీర్మానంపై కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించి ఆయన తెలియచేస్తారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ భేటీలో కాంగ్రెస్ అధినాయకత్వం తరపున డీకేశివకుమార్,మాణిగం ఠాక్రే సహా ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. అందరూ చర్చించి సీఎం ఎంపిక బాధ్యతను అధినాయకత్వానికి ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లీడ్‌లోకి వచ్చినప్పటి నుంచి సీఎం అభ్యర్థిగా ఎవరు ఎంపిక అవుతారనే ఉత్కంఠ అందరిలో కనిపిస్తోంది. తెలంగాణలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే చాలా మంది సీనియర్లు తాము సీఎం అభ్యర్థి అంతే తాము సీఎం అభ్యర్థి అంటూ ప్రకటనలు చేశారు. అయితే ముందు పార్టీని అధికారంలోకి తీసుకురావాలని తర్వాత అందరి సమ్మతితో సీఎంగా ఎవరు ఉండాలనే విషయం చర్చిద్దామని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. దీంతో సీనియర్లంతా సైలెంట్ అయిపోయారు.

మిగతా 3 లో

## ఏపీ రాజధాని అమరావతే: రాజ్యసభలో వెల్లడించిన కేంద్రం

-రాజ్యసభలో లిఖితపూర్వక ప్రకటన చేసిన కేంద్ర సహాయమంత్రి కౌశల్ కుమార్

-28 రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ ఉందని వెల్లడి

-కేంద్రం ఆమోదించిన మాస్టర్ ప్లాన్ జాబితాలో అమరావతి కూడా ఉందని స్పష్టీకరణ

3 లో



## తన వ్యాఖ్యలను వక్రీకరించారు : తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్

చెన్నై, డిసెంబర్4(మరో ఉదయం):



సనాతన ధర్మంపై తన వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించిందని డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. కరూర్ జిల్లాలో జరిగిన యువ కార్యకర్తల భేటీలో ఉదయనిధి మాట్లాడుతూ గతంలో సనాతన ధర్మంపై తాను చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తాను సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను తప్పుగా చిత్రీకరించారని ఆరోపించారు. తాను ఊచకోతకు పిలుపు ఇచ్చానని, తాను అనని మాటలను ప్రధాని తనకు ఆపాదించారని స్టాలిన్ ఆరోపించారు. తాను ఓ సదస్సుకు హాజరై కొద్ది నిమిషాలు మాట్లాడానని, ఎవరిపట్ల వివక్ష చూపకుండా అందరినీ సమానంగా చూడాలని తాను కోరానని గుర్తుచేశారు. అయితే తాను చేసిన వ్యాఖ్యలను కాషాయ నేతలు వక్రీకరించి యావత్ దేశం తన గురించి మాట్లాడుకునేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ స్వామీజీ తన తలపై రూ. 5-10 కోట్లు వెలకట్టారని అన్నారు. ప్రస్తుతం ఈ కేసు న్యాయస్థానం పరిధిలో ఉందని, న్యాయస్థానాల పట్ల తనకు విశ్వాసం ఉందని చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని కోరారని, కానీ తాను క్షమాపణ చెప్పేదిలేదని స్పష్టం చేశానన్నారు. తాను స్టాలిన్ కొడుకునని, కలైంజ్ఞర్ మనవడినని, తాను వారి భావజాలాన్ని మాత్రమే సమర్థిస్తున్నానని చెప్పాను.

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## తెలంగాణలో మరోమారు బిజెపి వైఫల్యం !

తెలంగాణలో అధికారం వస్తుందన్న ప్రతిసారీ బిజెపి తప్పులో కాలేస్తోంది. ఉమ్మడి ఎపిలో బలంగా పాతుకు పోతున్న తరుణంలో టిడిపితో అంటకాగడంతో దాని ఇమేజ్ పూర్తిగా దెబ్బతింది. తెలంగాణ ఏర్పాటుకు అనుకూలంగా పార్లమెంటులో మద్దతు తెలిపి తనవంతు పాత్ర పోషించినా దానిని పెద్దగా ప్రచారం చేసుకోలేక పోయింది. ఆనాడు సుష్మాస్వరాజ్ ప్రత్యేక తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోకపోతే తెలంగాణ ఏర్పాటయ్యేది కాదు. విపక్షంగా తాము మద్దు ఇస్తున్నామన్న విషయాన్ని గట్టిగా ప్రచారం చేసుకోలేక పోయారు. సరికదా ఏదో ఓ సందర్భంలో తెలంగాణ విషయంలో మోడీ విషం కక్కుతూ వచ్చారు. తల్లిని చంపి బిడ్డను రక్షించారనో..విభజన సరిగా జరగలేదనో అంటూ వచ్చారు. దీనికితోడు విభజన సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారు. ఇచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయలేదు. ఇకపోతే వీటన్నింటిని పట్టించుకోకున్నాప్రజలు మెల్లగా బిజెపి వైపు మొగ్గుచూపారు. కెసిఆర్ అవినీతి పాలనను అంతమొందించాలంటే బిజెపికి మాత్రమే సాధ్యమని నమ్మారు. ఈక్రమంలో తెలంగాణ లో బిజెపిదే తదుపరి అధికారం అన్న దిశగా పార్టీ ఎదిగింది. బండి సంజయ్ నియామకం తరవాత పాదయాత్రలతో ప్రజల్లో ఊపు తెచ్చారు. తెలంగాణలో పార్టీ ఎదుగుతున్న క్రమంలో ఒక్కొక్కరే పార్టీలో చేరారు. కెసిఆర్‌ను ఢీకొనే దమ్ము బిజెపికి మాత్రమే ఉందన్న భావన ప్రజల్లో బలంగా నాటుకున్న తరుణంలో ఎన్నికల ముందు బిజెపి నాయకత్వం తీసుకున్న నిర్ణయం పార్టీని అఃథపాతాళానికి తొక్కింది. పరుగలు తీస్తున్న బండికి బ్రేకులు వేసుకుంది. నాయకత్వాన్ని మార్చడంతో పాటు..బిఆర్‌ఎస్‌కు అనుకూ లంగా నిర్ణయాలు తీసుకోవడం మొదలు పెట్టింది. తాము అధికారంలోకి రావడమెలా అన్నదానిని పక్కన పెట్టి కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేయడమేలా అన్న సూత్రంతో బిఆర్‌ఎస్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకుందన్న ప్రచారం ప్రజల్లో బాగా వ్యాప్తిం చెందింది. అదే తెలంగాణ ఎన్నికల్లో ఫలితం చూపింది. ప్రజలు బిజెపిని నమ్మలేదు. కేవలం 8 సీట్లతో సరిపుచ్చారు. ముందుగా ఉన్న పద్దతిలో బండి నడిచివుంటే తెలంగాణలో అధికారంలోకి రాకున్నా..కనీసం 20కి తక్కువగా సీట్లు వచ్చేవి కావని విశ్లేషణలు ఉన్నాయి. అప్పుడు ప్రభుత్వం ఏర్పాటులో బిజెపి నిర్ణయాత్మకంగా ఉండేది. బండి సంజయ్ ఉన్ననాటి ఊపు కొనసాగివుంటే పార్టీలో చేరిన వారెవ్వరూ పార్టీని వీడేవారు కాదు. పార్టీని అధికారం దగ్గరకు తీసుకుని వెళ్లి ఉండేవారు. పార్టీలో చేరిన వారే కాకుండా కొత్తగా అనేకులు పార్టీలో చేరేందుకు సిద్దమయినా..ఇది కెసిఆర్‌తో కొట్లాడే పార్టీ కాదని నిర్ణయించుకున్నారు. లిక్కర్ కేసులో ఊకదంపుడు ఉపన్యాసాలు, కెసిఆర్ అవినీతిపై ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోక పోవడం వంటి చర్యలన్నీ బిజెపిని తెలంగాణలో ఎదగకుండా చేశాయి. దీనిని కాంగ్రెస్ అంది పుచ్చుకుందనే చెప్పాలి. రేవంత్ రెడ్డి ఈ అవకాశాన్ని బాగా మలచు కున్నారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. కెసిఆర్ అవినీతిపై నేరుగా పోరాటానికి దిగింది. కాంగ్రెస్ మాత్రమే ప్రజాస్వామ్య పునరద్దరణ చేయగలదన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించింది. బిజెపి వైఫల్యంతో కెసిఆర్ వ్యతిరేకతను అందిపుచ్చుకున్న కాంగ్రెస్ అనూహ్యంగా దూసుకుని వచ్చింది. బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటేనని ప్రచారం చేసింది. ఢిల్లీ మద్యం స్కామ్‌లో కవితను ఎందుకు అరెస్ట్ చేయలడం లేదంటే సూటిగా ప్రశ్నించింది. లిక్కర్ స్కాంలో ఫోన్లు మార్చి డబ్బు తీసుకున్న బీఆర్‌ఎస్ నేతలు కూడా జైలుకు వెళ్లే సమయం తప్పకుండా వస్తుందని ప్రధాని మోడీ హెచ్చరించినా పట్టించుకోలేదు. ఇది మోదీ గ్యారెంటీ, ఈ గ్యారెంటీకి తిరుగుండదని చెప్పినా ప్రజల్లో విశ్వాసం కలగలేదు. ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, యోగి ఆదిత్యానాథ్, నడ్డా తదితరులంతా ప్రచారం చేసినా బిజెపి కేవలం ఏడు సీట్లు

మాత్రమే గుల్చుకుంది. గోషామహల్‌లో మాత్రం రాజాసింగ్ సొంత ప్రతిష్టతో గెలుస్తున్నారు. ఇలా ఎందుకు చేశామన్న ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే గత అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేట నుంచి కిషన్ రెడ్డి ఓటమి చెందారు. తరవాత సికింద్రాబాద్ నుంచి ఎన్నికై కేంద్రమంత్రి పదవిని పొందారు. ఈ క్రమంలో సొంత నియోజకవర్గం అంబర్‌పేటలో పట్టు సాధించుకోలేక పోయారు. అలాగే బిజెపి నుంచి రాజ్యసభ పొందిన లక్ష్మణ్‌ది ముషీరాబాద్ నియోజకవర్గం. ఈ రెండుచోట్లా బిజెపి ఘోర పరాజయం

పొందింది. ఇకపోతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో ఉధృత ప్రచారమే చేశారు. కాంగ్రెస్‌ను విమర్శించడం తగ్గించి కేసీఆర్ అవినీతిపై విమర్శలు సంధించారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు నివ్వడం ద్వారా, జనసేనతో పొత్తు ఏర్పర్చుకోవడం ద్వారాతెలంగాణలో కొత్త వ్యూహానికి తెరతీశారు. ప్రాజెక్టుల్లో అవినీతి, నిరుద్యోగం, ధరణి పేరిట అక్రమాలు, ఫామ్ హౌజ్‌లో విశ్రమించడం, మూఢనమ్మకాలు వంటి అనేక అంశాలను ప్రస్తావించారు. ఇప్పటి వరకూ బీజేపీ నేతలెవరూ ఇలాంటి విమర్శలు చేసినప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. కాని ప్రధాని తన బహిరంగ సభల ద్వారానూ, రోడ్ షోల ద్వారానూ మళ్లీ బీజేపీకి ఒక ఊపు తెచ్చే ప్రయత్నం చేశారు. అయినా తెలంగాణ ప్రజలు నమ్మలేదు. ఇదంతా బిఆర్‌ఎస్, బిజెపిల అవగాహన మాత్రమే అనుకున్నారు. అందుకే బిజెపిని ఆదరించలేదు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటేనన్న ప్రచారాన్ని తిప్పికొట్టాలనుకున్నా.. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చివరి రోజుల్లో మోదీ రంగంలోకి దిగడం వల్ల కూడా బీజేపీకి ప్రయోజనం కలగలేదు. బిజెపికి చెందిన ముఖ్యనేతలు ఓటమి చెందడం చూస్తే... ప్రధాని మోడీని కూడా ప్రజలు పట్టించుకోలేదు. పార్టీ ఎంపిలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావులు ఓడారు. పార్టీలో కీలకనేతగా ఉన్న ఈటలె రాజేందర్ రెండు పడవల్లో కాలు పెట్టి కొట్టుకు పోయారు. ఇలా ఎదుకు జరిగిందో ఆత్మవిమర్శ చేసుకుంటుందా అన్నది చూడాలి. అయితే జరిగిన నష్టం వల్ల ఇప్పట్లో కోలుకోవడం మాత్రం కల్ల. పార్టీని ఒక్కొక్కరే వీడుతున్నా పట్టించుకోక పోవడం కూడా బిజెపి అసమర్థతను బయటపెట్టింది. ఇప్పటికైనా కెసిఆర్ అవినీతికి పాల్పడివుంటే..లిక్కర్ స్కామ్‌లో కవిత ప్రమేయం ఉంటే దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలి. వాటి పనిని అవి చేసుకు నేలా చేయాలి. దార్యప్తు సంస్థలను ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు ఉపయోగించుంటే ..అది ఎప్పటికీ ప్రమాదమే. అధికారం శాశ్వాతం కాదని గుర్తించుకోవాలి.

## తుపాను కారణంగా ఇద్దరు మృతి... పలు రైళ్లు నిలిపివేత

చెన్నై,డిసెంబర్4(మరో ఉదయం):

మిచాంగ్ తుపాన్ ప్రభావంతో తమిళనాడు వణుకుతోంది. తుపాన్ ధాటికి రాజధాని చెన్నై లోని చాలా ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నగరంలోని చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా చెన్నైలోని కనత్తూర్ లో కొత్తగా నిర్మించిన గోడ కూలిపోవడంతో ఇద్దరు మరణించారు. ఒకరు గాయపడ్డారు. ఈ ఎఫెక్ట్ రైల్వే స్టేషన్ల, ఎయిర్ పోర్ట్‌లపై పడింది. రైలుపట్టాలు మునిగిపోవడంతో సబ్ వేలు మూతపడ్డాయి. సబర్బన్ రైళ్లను నిలిపివేశారు. పలు విమనాలు రద్దు కాగా, మరొకొన్నింటిని దారి మళ్లించారు. మిచాంగ్ తుపాన్ తమిళనాడు, ఏపీ తీరానికి తాకడంతో రెండు రాష్ట్రాల్లో వర్షాలు విస్తృతంగా పడుతున్నాయి. చెన్నై – మైసూరు శతాబ్ది ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూరు కోవై ఎక్స్‌ప్రెస్, కోయంబత్తూరు శతాబ్ది ఎక్స్‌ప్రెస్, కేఎస్‌ఆర్ బెంగళూరు ఏసీ డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్, కేఎస్‌ఆర్ బెంగళూరు బృందావన్ ఎక్స్‌ప్రెస్, తిరుపతి సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు రద్దు అయ్యాయి. రానున్న 24 గంటల్లో ఏపీ, తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు చెన్నైలో సహాయక చర్యలు చేపట్టాయి. ప్రమాదకర స్థాయికి మించి నీరు ప్రవహిస్తున్న దృష్ట్యా బేసిన్ బ్రిడ్జి, వ్యాసర్పాడి మధ్య బ్రిడ్జి పై రాకపోకలు తాత్కాలికంగా నిలిపేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడగా, పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వలసరవక్కం (154.2 మి.మీ), నుంగంబాక్కం (101.7 మి.మీ), షోలింగనల్లూరు (125.7 మి.మీ), కోడంబాక్కం (123.3 మి.మీ), మీనంబాక్కం (108 మి.మీ) చొప్పున వర్షపాతం నమోదైంది. పొరుగున ఉన్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువళ్లూరు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిశాయి.



## తదుపరి ఐటి మినిస్టర్ ఎవరు
### సోషల్ మీడియా వేదికగా చర్చ

హైదరాబాద్,డిసెంబర్4(మరో ఉదయం):

తెలంగాణకు కాబోయే ముఖ్యమంత్రి ఎవరన్న చర్చ ఇప్పుడు మొదలయ్యింది. సిఎం ఎవరన్న చర్చతో పాటు ఇది కూడా ముందుకు వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం కైవసం చేసుకున్న తర్వాత అందరూ దీని గురించే చర్చిస్తున్నారు. దీంతో పాటు మరో అంశం ఇప్పుడు సోషల్‌మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణకు ఐటీ మినిస్టర్ ఎవరు కాబోతున్నారనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఐటీ రంగం అభివృద్ధి కోసం కేటీఆర్ చేసిన కృషిని గుర్తు చేసుకుంటూ నెటిజన్లు పెద్ద ఎత్తున ట్వీట్లు చేస్తున్నారు. తర్వాత ముఖ్యమంత్రి ఎవరు అవుతారనేది కాదు.. కేటీఆర్‌కు సరిపోయే ఐటీ మినిస్టర్‌ను కాంగ్రెస్ తీసుకురాగలదా? అని చర్చించుకుంటున్నారు.. ' ఇప్పటివరకు మేం చూసిన బెస్ట్ ఐటీ మినిస్టర్ మీరే'.. 'తెలంగాణ బెస్ట్ ఐటీ మినిస్టర్‌ను కోల్పోయింది'. అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి కామెంట్లు పెడుతున్నారు. ఇకపై కేటీఆర్ ఐటీ మినిస్టర్ కాదని తెలిసి నా ఐటీ జాబ్‌కు రాజీనామా చేస్తున్నామని కొంతమంది ట్వీట్లు చేశారు. ఐటీ మినిస్టర్ అనే పదానికి కేటీఆర్ రోల్ మోడల్ అని.. విజినరీ నాయకత్వాన్ని మిస్సవుతున్నామని కామెంట్లు పెడుతున్నారు. హైదరాబాద్ ఇంతగా అభివృద్ధి చెందింది.. ఉద్యోగవకాశాలతో లక్షలాది మంది ఇక్కడ జీవిస్తున్నారంటే దానికి కారణం మీరేనంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్‌ను ట్రెండ్ సెట్టర్ అంటూ కొనియాడుతున్నారు. గతంలో ఐటిశాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు పనిచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ కేబినేట్ రేసులో ఆయన కూడా ఉన్నారు. అయితే తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో చాలామంది విద్యావంతులు ఉన్నారు. ఇందులో ఓ మంచి సమర్థుడిని ఎంచుకుంటే మంచిదన్న అబిప్రాయం కూడా వస్తోంది.

## ఎపిలో రేవంత్‌రెడ్డిని అభినందిస్తూ ఫ్లెక్సీలు

అమరావతి,డిసెంబర్4(మరో ఉదయం):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో టీపీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డిని అభినందిస్తూ రాష్ట్రంలో ఫ్లెక్సీలు వెలిశాయి. బెజవాడ బెంజ్ సెంటర్‌లో రేవంత్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. ఇటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నివాసం సమీపంలో కూడా రేవంత్‌ను అభినందిస్తూ ఫ్లెక్సీలు వెలిశాయి. తెలంగాణా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న రేవంత్ రెడ్డికి హార్ధిక శుభాకాంక్షలు అంటూ కోనేరు రాహుల్ చౌదరి పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. బెజవాడ జనం ఈ ఫ్లెక్సీలను ఆసక్తిగా తిలకిస్తున్నారు.

## మిచాంగ్ తుఫాన్ వల్ల ఇద్దరు మృతి... పలు విమానాల సర్వీసులు రద్దు

చెన్నై,డిసెంబర్4(మరో ఉదయం):

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు తమిళనాడు అతలాకుతలమవుతోంది. గత రాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి చెన్నై మహానగరం పూర్తిగా స్తంభించిపోయింది. రోడ్లన్నీ పూర్తిగా నీట మునిగాయి. ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి కనిపించట్లేదు. రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రోడ్డు, విమాన, రైలు సర్వీసులు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. వర్షానికి తోడు ఈదురు గాలులు వీస్తున్నాయి. ఈదురుగాలులకు చెన్నైలోని కనత్తూర్‌లో కొత్తగా నిర్మించిన గోడ కూలి ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈదురు గాలులకు భారీ వృక్షాలు సైతం ఎక్కడికక్కడ రోడ్లపై కూలిపోతున్నాయి. పలు చోట్ల విద్యుత్ నిలిచిపోయింది. మరోవైపు చెన్నై విమానాశ్రయంలో భారీగా వరద వచ్చి చేరింది. దీంతో విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పలు విమానాలను అధికారులు దారి మళ్లించారు. తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా సోమవారం రాత్రి 11 గంటల వరకు విమాన సర్వీసులను నిలిపివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇక చెన్నైలోని పలు ప్రాంతాల్లో వీధుల్లో పార్క్ చేసిన వాహనాలు వర్షపు నీటి ఉద్ధృతికి కొట్టుకుపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐఎండీ ప్రకారం? గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో 100 మిమీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. వలసరవక్కంలో 154.2 మి.మీటర్ల వర్షంపాతం నమోదు కాగా, నుంగంబాక్కంలో 101.7 మి.మీ, షోలింగనల్లూర్‌లో 125.7 మి.మీ, కోడంబాక్కంలో 123.3 మి.మీ, మీనంబాక్కంలో 108 మి.మీ వర్షపాతం నమోదైంది.



## తెలంగాణ ఫలితాలు ఓ హెచ్చరిక

### ఆత్మస్తుతి.. అహంకారంతో పోతే మునగడం ఖాయం ప్రజలకు చేరువగా ఉంటేనే ఆదరణ

అమరావతి,జూలై10(మరో ఉదయం):

25 మంది ఎంపీలను గెలిపిస్తే తాను ఢిల్లీ నుండి ప్రత్యేక హోదా సాధించు కొస్తానని జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే ప్రకటించారు. కానీ ఎన్నికలై అధికారం చేపట్టిన కొద్ది రోజులకే బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చినందున ప్రత్యేక హోదాపై పోరాడి సాధించ లేమని, మెల్లగా అడుక్కుందా మంటూ జగన్ ఆదిలోనే మాట తప్పారు. అప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రంతో రాజీ, లాలూచీ తప్ప రాష్ట్రానికి రావాల్సిన ఏ హక్కుపైనా వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పోరాడ లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కనీసం గట్టిగా నిలదీసిన సందర్భం కూడా లేదు. వ్యవసాయ చట్టాల నుండి రాష్ట్రపతి ఎన్నికల వరకు బిజెపిని బేషరతుగా బలపరుస్తూ వస్తోంది. ఈ లొంగుబాటు వైఖరితో రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని అన్ని పక్షాలను ఏకతాటి పైకి నడిపించి కేంద్రంపై పోరాడి ప్రత్యేకహోదా సాధించాల్సిన ప్రభుత్వం అందుకు చొరవ చూపాల్సిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్ను చూపటం రాష్ట్ర ప్రజలను ఆశాభంగానికి గురిచేసింది.ఇన్ని వైఫల్యాల్లో

2024 తర్వాత కూడా అధికారం తమదేననీ భరోసాగా తిరుగుతూ అధికార దుర్వినియోగానికి, అరాచకాలకు పాల్పడిన అధికార పార్టీ నిజాలు చెప్పివుంటే బాగుండేది. ఇప్పుడు ముఖ్యమంత్రి ఆదేశాలతో 'గడప గడపకు' కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు జగనన్న సురక్ష కూడా సాగిస్తున్నారు. వైనాట్ అంటూ సాగుతున్నారు. పలుచోట్ల వ్యతిరేకతా వస్తోంది. నవరత్నాల పేరిట అప్పులు చేసి డబ్బులు పంచుతూ ఉండటంతో ప్రజలు తమతోనే ఉంటారని మంత్రులు, శాసనసభ్యులు నమ్మారు. ఇక జగన్మోహన్‌రెడ్డి అయితే తన గ్రాఫ్‌కు తిరుగులేదని, వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లూ వచ్చినా ఆశ్చర్యపోవాల్సింది ఏమీ లేదని చెప్పుకొంటున్నారు. వైసిపి రాజకీయాలు మొత్తం... ఆత్మస్తుతి పరనింద అన్నరీతిలో ఉంది. నాలుగేళ్లలో 90శాతం హామీలు నెరవేర్చామని సిఎం జగన్ ప్రకటించకున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎపిని అద్భుతంగా తీర్చిదిద్దామని చెప్పుకున్నారు. మంత్రులు, ఇతరనేతలు అంతా జగన్‌ను పొగడ్తలతో ముంచెతుతున్నారు. అహో ఓహో అంటూ ఆకాశానికి ఎత్తారు. నిజానికి ఆత్మవిమర్శ చేసుకుని ఫలానా చేసాం..ఫలానా చేయలేదని చెబితే బాగుండేది. తెలంగాణలో బిఆర్‌ఎస్ ఇలా చేసే భంగపడింది. తెలంగాణ ఫలితాలు జగన్‌కు గుణపాఠం కావాలి. ప్రజలు మన జేబు సంస్థలు కావని గుర్తించాలి. అలా కాకుండా అంతా స్వర్గతుల్యం చేశామన్న రీతిలో నేతలు కూడా ప్రకటించుకుంటున్న తీరుతో ముప్పు తప్పదు. చంద్రబాబును, జనసేనను తిట్టిపోయడానికే నిత్యం సమయం కేటాయించడం వల్ల ప్రజల్లో కూడా మార్పు వస్తుంది. వైఎస్సార్‌సిపి 2019 ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. నాడు అధికారంలో ఉన్న తెలుగుదేశంపై ప్రజల్లో వ్యతిరేకత, జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా చేసిన వాగ్దానాలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా కేంద్ర బిజెపి చేసిన విద్రోహంపై పోరాడతారన్న విశ్వాసం ప్రకటించడంతో విజయానికి కారణమయ్యాయి. అధికారం చేపట్టాక నవరత్నాల పేరుతో దశలవారీ ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో వైఎస్సార్‌సిపి పట్ల సానుకూల వాతావరణాన్ని సృష్టించాయి. అయితే అభివృద్ది



పక్కకుపోయింది. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చలేని దుస్థితి ఏర్పడింది. అమరావతి రాజధానిని అటకెక్కించారు. మూడు రాజధానుల విన్యాసాలు సాగాయి. అలాగే నాలుగేళ్లుగా రాజధాని లేని రాష్ట్రంగా అప్రతిష్ట మూటగట్టుకున్నారు. అమరావతిని అటకెక్కించారు. మూడు రాజధానులంటూ ప్రజలనుముప్పు తిప్పలు పెడుతున్నారు. ఏదిరాజధానో కాదో చెప్పడం లేదు. కనీసం తాను కోరుకున్న విశాఖనయినా రాజధాని చేసివున్నా బాగుండేదని ప్రజల్లో అభిప్రాయం వచ్చింది. నాలుగేళ్లయినా పోలవరం అతీగతీ లేదు. అది ఎప్పటిక పూర్తి చేస్తారో చెప్పకుండా దానికి చంద్రబాబే కారణమన్నరీతిలో విమర్శలు చేయడం ద్వారా తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలను కుంటున్నారు. ఇకపోతే క్రమంగా సంక్షేమ పథకాలపై వివిధ రూపాల్లో కోత, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మధ్యతరగతి ప్రజలకిచ్చిన పిఆర్‌సి, సిపిఎస్ వంటి వాగ్దానాలు అమలు చేయకపోవడంతో ఆయా తరగతుల్లో ఆందోళన మొదలయ్యింది. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల మోతతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతూ వచ్చింది. వైఎస్సార్‌సిపిని బలపరుస్తున్న ప్రజల్లోనూ అసంతృప్తి మొదలైంది. వారి కార్యకర్తల్లోనూ వివిధ రూపాల్లోనూ ఇది వ్యక్తమవుతున్నది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి వికేంద్రీకరణ పేరుతో చేరువగా పెట్టిన సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు ప్రజల్లో అనేక ఆశల్ని కల్పించాయి. సంక్షేమాని కి బాసటగా ఉంటాయనుకున్న ఈ వ్యవస్థలు ప్రజల్లో ప్రతికూల అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి. మారుతున్న ఈ పరిస్థితిని వైఎస్సార్‌సిపి గుర్తించినట్లుగానీ, గమనంలోకి తీసుకున్నట్లు గానీ కనిపించడం లేదు. విన్నాను, కన్నాను.. ప్రజలతోనే వుంటానంటూ వాగ్దానం చేశారు. మాట తప్పను, మడమ తిప్పను అన్నారు. తెలంగాణలో ఈ అహంకారమే దెబ్బతీసింది. ఇది ఎపికి గుణపాఠం కావాలి. జగన్ కూడా

MON - M U_SAT - M U.qxd 05-12-2023 08:16 AM Page 3



# అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

**అమరావతి,డిసెంబర్4(మరో ఉదయం):**

తుఫాన్ నేపథ్యంలో కలెక్టర్లు,ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలులేదన్నారు. బాధితులు క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా కుటుంబానికి మరో రూ.500 పెంచి రూ.2500 ఇవ్వాలన్నారు.వర్షాలు తగ్గిన వెంటనే నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ ఈ 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. తుఫాను ప్రభావిత 8 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సీఎం వైయస్.జగన్ నిర్వహించారు. .తుపాను నేపథ్యంలో చేపడుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.సీఎం ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన కదిలిన ప్రభుత్వ యంత్రాంగం,ఇప్పటివరకు సుమారు 1 లక్ష టన్నుల ధాన్యాం సేకరణ చేసింది. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. అధికారులుఅత్యవసర ఖర్చులు కోసం ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు నిధులు విడుదల చేశారు. ఖరీఫ్ పంటల కాపాడుకోవడం ప్రధానం అని కూడా సిఎం జగన్ అన్నారు. హుద్ హుద్ లాంటి పెద్ద తుఫానులను కూడా మన రాష్ట్రం చూసింది. అటువంటి తుపాన్లును సమర్ధవంతంగా ఎదుర్కోవడంలో మంచి అనుభవం మన అధికారులకు ఉంది. 210 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే పరిస్థితిని కూడా ఎదుర్కొన్నాం. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకపోయినా..ఈ తుపాన్ పట్ల అప్రమత్తంగా ఉంటూ, యంత్రాంగం సీరియస్‌గా ఉండాలన్నారు. మంగళవారం మధ్యాహ్నం బాపట్ల సమీపంలో తుపాన్ తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెబుతున్నారు. అప్పుడు గంటకు 110 కిమీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెబుతున్నారు. వర్షాలు కూడా కురుస్తాయి. 7వ తేదీ నాటికి పరిస్థితులు కుదుటపడే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించి జిల్లాల కలెక్టర్లు అవసరమైన నిధులు ఇప్పటికే మంజూరు చేశాం. అత్యవసర ఖర్చులు కోసం ప్రతి జిల్లాకు రూ.2 కోట్లు చొప్పున నిధులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. తిరుపతికి రూ.2 కోట్లు, మిగిలిన జిల్లాల్లో రూ.1 కోటి చొప్పున ఇచ్చారు. మిగిలిన జిల్లాలకు కూడా మరోరూ.1 కోటి మంజూరు చేయాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి జిల్లాకు సీనియర్ ఐఏఎస్‌లను ప్రత్యేక అధికారులు నియమించాం. వీరంతా కూడా జిల్లాల్లో యంత్రాంగంతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తారు. ఇవాళ సాయంత్రం నుంచి మీ ఈ జిల్లాల్లో అందుబాటులో ఉంటారు.ఇవన్నీ చేయడంతో పాటు జిల్లా కలెక్టర్లు అందరూ చాలా ముఖ్యమైన అంశాలను గుర్తుంచుకోవాలి. ప్రతి కలెక్టర్, ఎస్పీ దీన్నొక సవాలుగా తీసుకుని పనిచేయాలి. ఎలాంటి ప్రాణనష్టం జరగడానికి వీలులేదు. మనుషులుతో పాటు పశువులకూ ఎలాంటి ప్రాణనష్టం రాకూడదు. ఆ మేరకు తగిన జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి.ఒకవైపు ఇది చేస్తూనే.. మరోవైపున ఖరీఫ్ పంటల సంరక్షణకు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేకంగా ధాన్యంపై ప్రత్యేక ధ్యాస పెట్టాలి. కోతకు వచ్చిన ఖరీఫ్ పంట కాపాడుకోవడం అన్నది చాలా ముఖ్యమైన అంశం. ఇప్పటికే 97 వేల టన్నులు సేకరించాం. మరో 6.50 లక్షల టన్నుల ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే...పంట ఇంకా ఎక్కడ కోత కోయలేదో... దాన్ని వాయిదా వేసే విధంగా రైతులకు నచ్చజెప్పాలి. అదే టైంలో కోసిన పంటను కచ్చితంగా సేకరించాలి. తేమ ఉన్న ధాన్యం అయినా, రంగు మారిన ధాన్యాన్నైనా కచ్చితంగా సేకరించడంపై అధికారులు దృష్టి పెట్టాలి. యుద్ధ ప్రాతిపదికన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి. తుపాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ పీరియడ్‌లో రైతు మనకు అత్యంత ప్రాధాన్యమున్న వ్యక్తి. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా ధాన్యం సేకరించాలి. తుపాను ప్రభావం ఉన్న ప్రాంతాల నుంచి అక్కడ వారిని సురక్షతి ప్రాంతాలకు తరలించాలి. 181 సహాయ పునరావాస కేంద్రాలను ఇప్పటికే ఈ 8 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 308 సహాయ పునరావాస శిబిరాలు కూడా ఏర్పాటుకు గుర్తించామని అధికారులు చెప్పారు. ఎక్కడ అవసరం ఉంటే.. అక్కడ వేగంగా పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసి, లోతట్టు ప్రాంతాల వారిని అక్కడికి తరలించాలి. ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్, మరో 5 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నారు.ఇతర రాష్ట్రాలకు లేని, మనకు మాత్రమే ఉన్న మరో బలం ఏమిటంటే.. మన గ్రామాల్లో ఉన్న సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ. ప్రతి గ్రామంలోనూ విలేజ్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఇది మనకు ఉన్న పటిష్టమైన బలం. ప్రతి 50?70 ఇళ్లకు ఒక వాలంటీర్ అందుబాటులో ఉన్న గొప్ప పరిస్థితి ఇతర రాష్ట్రాలకు లేదు. మనం క్రియేట్ చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఎంత సమర్ధవంతంగా వాడుకోగలిగితే.. అంత మంచి ఫలితాలు వస్తాయి. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తుపాను వల్ల, తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లు, రోడ్లు దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలి. మనం ఏర్పాటు చేస్తున్న సహాయ శిబిరాలలో మనం వెళితే ఎలాంటి సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, భోజనం, వసతి ఉండాలని కోరుకుంటామో.. అదే తరహాలో అక్కడ సౌకర్యాలు ఉండేలా చూడాలి. మందులు, తాగునీరు, మంచి ఆహారం అందించాలి. కాస్త డబ్బు ఖర్చు అయినా ఫర్వాలేదు. సదుపాయాల విషయంలో ఎలాంటి లోటు రాకూడదు. బాధితుల పట్ల మానవతాదృక్పథంతో మెలగాలి. బాధితులు క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలి. ప్రతి ఒక్కరికీ రూ.1000 ఇవ్వాలి. కుటుంబానికి అయితే గతంలో మాదిరిగా కాకుండా మరో రూ.500 పెంచి రూ.2500 ఇవ్వాలి. క్యాంపుకు వచ్చిన ప్రతి ఒక్కరూ ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వెళ్లాలి. క్యాంపులకు రాకుండా ఇళ్లల్లోకి నీళ్లు వచ్చిన వారికి, క్యాంపు నుంచి మరలా వాళ్ల ఇళ్లకు వెనక్కి వెళ్లేవారికైనా వారికి అందాల్సిన 25 కేజీల బియ్యం, కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు కిలో చొప్పున అందించాలి. ఈ రేషన్ వారికి సకాలంలో సక్రమంగా అందించాలి. తుపాను ప్రభావంతో గాలులు, వర్షాలు వల్ల దెబ్బతిన్న గుడిసెలు, ఇళ్లు ఉంటే వారి పట్ల మానవతా దృక్పథంతో సాయం చేయాలి. తక్షణమే రూ.10 వేలు ఇచ్చి... వారిని ఆదుకోవాలి. వారు కొత్త నివాసం ఏర్పాటు చేసుకునేట్టు దయతో, సానుభూతితో అందించాలి. సకాలంలో పరిహారం అందించాలి. తుపాను తగ్గు ముఖం పట్టిన 48 గంటల్లో ఇవి చేయాలి. అప్పుడే వారికి సంతోషాన్ని ఇవ్వగలుగుతాం.

గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను సక్రమంగా వినియోగించుకుని బాధితులను గుర్తించడంతో పాటు నష్టాన్ని అంచనా వేయాలి. సకాలంలో వారికి ఇవ్వాల్సినవి అందించాలి. ఎమర్జెన్సీ సర్వీసుల నిర్వహణపైనా దృష్టి పెట్టాలి. తాగునీటి సౌకర్యాలు, జనరేటర్ ఏర్పాటు, బాలింతలు, గర్భిణీలను ఆసుపత్రులకు తరలించడం వంటి కీలక అంశాలను కూడా త్వరితగతిన చేపట్టాలన్న సీఎం.వర్షాలు తగ్గిన తర్వాత కూడా ఎలాంటి అలక్ష్యానికి తావులేకుండా... వెంటనే సహాయ చర్యలు చేపట్టాలన్న సీఎం.అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలి. విద్యుత్, రవాణా సౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే మరమ్మతులునూ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. సాధారణ పరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టిపెట్టాలి. తుపాను తీరం దాటి, వర్షాలు తగ్గిన తర్వాత పంట నష్టంపై వెంటనే ఎన్యూమరేషన్ పూర్తి చేయాలి. దీనికోసం మీకు తగిన టైం ఇచ్చిన తర్వాత... నేను కూడా ప్రజల దగ్గరకు వెళ్లి.. కలెక్టర్లు బాగా చేశారా ? లేదా? అని అడుగుతాను. మా కలెక్టర్ బాగా చేశారు అన్న మాట ప్రజల దగ్గర నుంచి వినడం కోసం.. ఆ సంతోషాన్ని పంచుకోవడం కోసం నేను మీ దగ్గరకు వస్తాను. తనుపాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై అడిగి తెలుసుకుంటాను.నాకు సహాయం అందలేదని, బాగా చూసుకోలేదన్న మాట ఒక్క మనిషి నుంచి కూడా వినిపించకూడదు. మా కలెక్టర్ బాగా చూసుకోలేదన్న మాట కూడా వినిపించకూడదు. సంతృప్తకర స్థాయిలో బాధితులందరికీ సహాయం అందాలి. ఈ విషయాన్ని కలెక్టర్లు అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. ఈ సాయంత్రం నుంచి ప్రత్యేకాధికారులు కూడా జిల్లాల్లో పర్యవేక్షణ ప్రారంభిస్తారు.సహాయచర్యల కోసం డబ్బులుకు సంబంధించి.. ఇంకా రూ.2 కోట్లు కంటే ఎక్కువ అవసరమైతే .. వెంటనే పంపించడానికి అన్ని రకాలుగా ఏర్పాట్లు చేశాం. సీఎస్ గారు, రెవెన్యూ ఉన్నతాధికారులతో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులంతా అందుబాటులో ఉన్నారు. ఒక ఫోన్ కాల్ దూరంలో మేం ఉంటాం. మీకు ఏం కావాలన్నా వెంటనే అడగండి. మీకు ఏం కావాలన్నా వెంటనే ఏర్పాటు చేస్తాం. అవసరమైన సహాయక చర్యలు చేపట్టండి అని సీఎం కలెక్టర్లకు నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో విపత్తు నిర్వహణ శాఖమంత్రి తానేటి వనిత, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ కె వి రాజేంద్రనాథ్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, రెవెన్యూ, విపత్తు నిర్వహణశాఖ స్పెషల్ సీఎస్ జి సాయి ప్రసాద్, ఆర్ధికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ బి రాజశేఖర్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ కె విజయానంద్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, వ్యవసాయం, పశు సంవర్ధకశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, రవాణాశాఖ కార్యదర్శి పీ ఎస్ ప్రద్యుమ్న, పౌరసరఫరాలశాఖ కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్, సివిల్ సె÷-లైస్ కార్పొరేషన్ ఎండీ జి వీరపాండియన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణలో బిజెపి గ్రాఫ్ పెరిగింది

మొదటిపేజీ తరువాయి

ఎంపీ సీట్లను గెలుచుకున్న విషయం మీ అందరికీ తెలుసన్నారు. అదే పట్టుదలతో అన్ని పార్లమెంటు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకుని ముందుకెళ్తాం. ఈ ఎన్నికలో ఎలాంటి ఫలితాలు వచ్చినప్పటకీ, పూర్తి స్థాయిలో విజయ లక్ష్యంతో ముందుకు వెళ్తాం. శాసన సభ ఎన్నికల్లో మా నాయకులు డోర్ టు డోర్ వెళ్లినప్పుడు.. ఈసారి ఎవరికి వేసినా.. పార్టమెంటు ఎన్నికల్లో మేం ప్రధాని మోడీకి అండగా ఉంటామని ప్రజలు స్పష్టంగా సంకేతాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాకు వచ్చిన 8సీట్లు ఉన్నప్పటికీ కూడా80సీట్లు బలాన్ని కూడగట్టుకుని వచ్చే శాసనసభ ఎన్నికల్లో ముందుకు వెళ్తామని చెప్పారు. ముఖ్యంగా ఈ ఎన్నికలను విశ్లేషించుకుంటామని, ఈ ఫలితాలను సవాల్ గా తీసుకుంటానమి.. రానున్న రోజుల్లో మరింత కసితో పనిచేస్తామన్నారు. వచ్చే 5 ఏళ్లు ఒక నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలే బీజేపీ గుండె చప్పుడగా వినిపించే పార్టీగా బీజేపీ పోరాడుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి కోసం ఏ విధంగా అంకిత భావంతో పని చేశామో.. అదేవిధంగా పనిచేస్తామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని.. ఎటువంటి వివక్ష చూపకుండా ముందుకెళ్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చినటువంటి తీర్పును బీజేపీ పార్టీ గౌరవిస్తుందని అన్నారు. మేము ఐదేళ్లుగా చేసిన పోరాటం.. కాంగ్రెస్ పార్టీకి లాభం చేకూరినప్పటికీ.. అదే పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్తామని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో అద్భుతమైన ఫలితాలు తీసుకొచ్చే విధంగా పనిచేస్తామన్నారు. దేశంలో ప్రధాని మోడీ నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని.. గత ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో బీజేపీని గెలిపించడం జరిగిందన్నారు.. ఈ సారి కూడా మెజార్టీ స్థానాలను బీజేపీని గెలుపించుకునే ప్రయత్నంలో మేము త్వరలోనే అన్ని స్థాయిల్లో సమీక్షలు నిర్వహింకుని..

సమగ్రమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి అన్నారు.

# సిఎం ఎంపిక నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానికి అప్పగింత

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో కొత్త సీఎం ఎంపిక బాధ్యతను కాంగ్రెస్ అధినాయకత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ శాసనసభా పక్షం తీర్మానం చేసింది. ఈ మేరకు నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అప్పగించారు. తీర్మానంపై కాంగ్రెస్ అగ్రనేతలతో చర్చించి ఆయన తెలియచేస్తారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ భేటీలో కాంగ్రెస్ అధినాయకత్వం తరపున డీకేశివకుమార్,మాణిగం ఠాక్రే సహా ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. అందరూ చర్చించి సీఎం ఎంపిక బాధ్యతను అధినాయకత్వానికి ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లీడ్‌లోకి వచ్చినప్పటి నుంచి సీఎం అభ్యర్థిగా ఎవరు ఎంపిక అవుతారనే ఉత్కంఠ అందరిలో కనిపిస్తోంది. తెలంగాణలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే చాలా మంది సీనియర్లు తాము సీఎం అభ్యర్థి అంతే తాము సీఎం అభ్యర్థి అంటూ ప్రకటనలు చేశారు. అయితే ముందు పార్టీని అధికారంలోకి తీసుకురావాలని తర్వాత అందరి సమ్మతితో సీఎంగా ఎవరు ఉండాలనే విషయం చర్చిద్దామని కాంగ్రెస్ అధినాయకత్వం చెప్పింది. దీంతో సీనియర్లంతా సైలెంట్ అయిపోయారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ విజయం కోసం కాంగ్రెస్ సీనియర్లు అంతా కష్టపడ్డారు. వారి వారి నియోజకవర్గాలతోపాటు పక్క నియోజక వర్గాల విజయం కోసం శ్రమించారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నీ తానై అన్ని నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. మిగతా వాళ్లు మాత్రం తమకు కేటాయించిన ప్రాంతాలకే పరిమితమై ప్రచారం చేశారు. అందరూ ఐక్యంగాఉంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం పదవి కోసం చాలా మంది పోటీకి వస్తారనే సందేహం చాలా మందిలో కనిపించింది.

# ఏపీ రాజధాని అమరావతే: రాజ్యసభలో వెల్లడించిన కేంద్రం

ఏపీ రాజధాని అమరావతి అంటూ కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కౌశల్ కుమార్ రాజ్య సభలో ఈ మేరకు లిఖితపూర్వక ప్రకటన చేశారు. 28 రాష్ట్రాల రాజధానుల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ఉందని, ఆ ప్లాన్ కు కేంద్రం ఆమోదం తెలిపిందని కౌశల్ కుమార్ తెలిపారు. ఈ జాబితాలో అమరావతి కూడా ఉందని స్పష్టం చేశారు. అమరావతికి కూడా మాస్టర్ ప్లాన్ ఉందని మంత్రి వెల్లడించారు. అమరావతి మాస్టర్ ప్లాన్ కు కూడా కేంద్రం ఆమోదం ఉందని వివరించారు.



# గెలుపైన, ఓటమైనా మీతోనే నా ప్రయాణం

## మేడ్చల్ నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటా: ఏనుగు సుదర్శన్ రెడ్డి

**జవహర్ నగర్, డిసెంబరు 4(మరో ఉదయం):**

మేడ్చల్ నియోజకవర్గం, ఘట్కేసర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ బిజెపి అధిష్టానం తనపై నమ్మకంతో టికెట్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నన్ను ప్రేమించి, దీవించిన నా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదములు నా వెంట నడిచిన నా కార్యకర్తల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని బిఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి నియోజకవర్గం లో మద్యం, డబ్బులు విపరీతంగా పంచిపెట్టి నెగ్గారని మల్లారెడ్డి గెలుపు గెలుపే కాదని.నాకు టికెట్టు రావడం ఆలస్యం అయినందున ప్రతి ఒక్కరిని కలవలేకపోయానని అయినా కూడా ప్రతి ఒక్కరూ ఆదరించి 50 వేలకు పైగా ఓట్లు వేసి నీతి నిజాయితీ ధర్మం వైపు నిలబడ్డ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ఈ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కేపీ.వివేకానందకి అభినందనల వెల్లువ...

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 4(మరో ఉదయం)**

చరిత్రను తిరగరాస్తూ 85576 ఓట్ల మెజారిటీతో నూతన రికార్డులను సృష్టించి రాజకీయ చదరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందకి శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాసం వద్దకు భారీ సంఖ్యలో చేరుకొని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీలు చినంగి వెంకటేశం ముదిరాజ్, సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గజమాలలో, శాలువాలతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# విజయం ప్రజలది పార్టీ కార్యకర్తలది

## కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్

## మాషా అల్లాహ్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు

**నర్సంపేట డిసెంబర్ 4(మరో ఉదయం)**

దొంతి మాధవ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా మాషా అల్లాహ్ నర్సంపేట పట్టణ మైనార్టీ కమిటీ అధ్యక్షులు ఎస్.కె ఖాసిం ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, క్లస్టర్ ఇన్చార్జ్ వేముల సాంబయ్య గౌడ్ ఎస్డి జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ బేగ్, మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి నర్సంపేట నియోజకవర్గం లోని ప్రజలంతా ఏకపక్షంగా దొంతి మాధవ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి నర్సంపేట చరిత్రలోనే 56 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఏనాడూ గెలవని కాంగ్రెస్ పార్టీనీ ఈరోజు ప్రజలు అధిక మెజార్టీతో నర్సంపేట శాసనసభ్యుడిగా గెలిపించారని అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, విద్యార్థి, యువత, మైనారిటీ, బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళ విభాగాల నాయకులు ఎంతో కృత నిశ్చయంతో పనిచేసి ఈ విజయాన్ని సాధించారని మాధవ రెడ్డి గారి గెలుపు ప్రజల గెలుపు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గెలుపు అని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటామని, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 14 డివిజన్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మైనార్టీ నాయకులు ఎస్ డి అయూబ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, ఎండి బాబా, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత్తంకుమార్ ,పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు కమిటీ సభ్యులు షేక్ జానీ, షేక్ షాదుల్లా షేక్ హుస్సేనీ, షేక్ తాజుద్దీన్, ఎండి అంజాద్, షేక్ అక్రమ్ ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.








# సమావేశానికి మామ, అల్లుడు డుమ్మా

**హైదరాబాద్,డిసెంబరు 4(మరో ఉదయం):**

తెలంగాణ భవన్ లో బీఆర్ ఎస్ అధ్యక్షులు కె.తారకరామారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ముగిసింది.ఈ సమావేశానికి మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ కవితతో పాటు గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. సమావేశం అనంతరం గెలుపొందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గజ్వేల్‌లోని ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయల్దేరారు.



